ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం । 27 । మే । 2026

# రాష్ట్రంలో నాలుగైదు రోజుల పాటు అకాల వర్షాలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:** రాష్ట్రంలో కొద్ది రోజుల నుంచి పగటి పూట భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. సాయంత్ర సమయంతో మాత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కాస్త ఉపసమనాన్ని కలిగిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఒక వైపు మండుతున్న ఎండల వల్ల ప్రజలు వడదెబ్బకు గురవుతుంటే, మరోవైపు అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంటలు నేలపాలై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో వాతావరణం పరిస్థితులు ఎలా ఉండనున్నాయో అని రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి వానలు బీభత్సాన్ని సృష్టించాయి. వరుణుడు దాటికి రైతుల బతుకులు అతలాకుతలం అయ్యాయి.నిన్న సుమారు 21 జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడ్డాయి. ఈరోజు తూర్పు, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో జల్లులు పడే అవకాశం ఉంది. నిన్న ఎక్కడైతే ఎక్కువ వర్షాలు పడ్డాయో అక్కడ ఈరోజు తక్కువ వర్షాలు పడే





అవకాశం ఉంది. ఇవి హీట్ వేవ్ వర్షాలు కావడంతో ఉష్ణోగ్రత ఎక్కువగ ఉన్న ప్రాంతాలలో దీని ప్రభావం ఉంటుంది



గాంధీభవన్‌లో గల్లాలు పట్టుకుని కొట్టుకున్న కాంగ్రెస్ నేతలు.. అడ్డుకున్న హన్మంతన్న 2



పోలీసుల కస్టడీకి భగీరథ్.. మొయినాబాద్‌లో ఫామ్‌హౌస్‌కు తరలింపు.. 2



'ఛీ.. ఛీ.. నువ్వసలు తల్లివేనా..?.. కన్నబిడ్డపై లవర్‌తో రేప్ చేయించింది 3



లెస్బియన్ రూమర్స్‌పై స్పందించిన మౌనీ రాయ్.. చర్చనీయాంశంగా మారిన పోస్ట్ 3

# రేపే అంబర్‌పేటలో బక్రీద్ ధూంధామ్..!

- సమూహిక నమాజ్‌కు మున్సిపల్ మైదాన్ సర్వం సిద్ధం..
- కాచిగూడ కబేళా వద్ద వద్ద గొర్రెలకు గిరాకీ.. దోస్తల ఇండ్లల్ల దావత్‌లు
- డీసీపీ రక్షిత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు..!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, మే 27:**

**త్యాగానికి ప్రతీకగా నిలిచే 'బక్రీద్' (ఈద్-ఉల్-అజ్హా) పర్వదినాన్ని రేపు (గురువారం) నగరవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకునేందుకు సర్వం సిద్ధమైంది. సౌదీ అరేబియాతో పాటు పలు దేశాల్లో ఈ రోజే పండుగ జరుపుకోగా, మన హైదరాబాద్‌లో రేపు పండుగ సంబురాలు మిన్నంటుతున్నాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇయ్యాల్టి న్యూస్ తరపున ముందస్తుగా ఈద్ ముబారక్...**

## త్యాగానికి నిదర్శనం.. బక్రీద్ ప్రాముఖ్యత


ఇస్లాం క్యాలెండర్ ప్రకారం ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారు. అల్లాహ్ ఆజ్ఞను పాటించడం కోసం ప్రవక్త హాజ్రత్ ఇబ్రహీం తన కుమారుడైన ఇస్మాయిల్‌ను సైతం త్యాగం చేయడానికి సిద్ధపడ్డారు. ఇబ్రహీం నిరుపమాన త్యాగానికి, అచంచల విశ్వాసానికి మెచ్చిన కరుణామయుడైన అల్లాహ్.. కుమారుడి స్థానంలో ఒక జీవాన్ని ప్రసాదించాడు. ఈ త్యాగాన్ని స్మరిస్తూనే ప్రతి ఏటా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారు. తమకున్న దాంట్లో పేదలకు 'కుర్బానీ' దానం ఇవ్వడం ఈ పండుగ ముఖ్య ఉద్దేశం.



అంబర్‌పేట విశాల్ మార్ట్ వద్ద చెక్ పోస్ట్‌లో చెక్ చేస్తోన్న పోలీసులు

## అంబర్‌పేట మైదాన్‌లో ఏర్పాట్లు షురూ!

రేపు ఉదయం సామూహిక నమాజ్ కోసం అంబర్‌పేట మున్సిపల్ మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రత్యేక ప్రార్థనలు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నమాజ్ అనంతరం ప్రధాన జాబితాలో ముస్లిం సోదరులు సాంప్రదాయబద్ధంగా ఊరేగింపులు నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు.



## కబేళాల వద్ద గిరాకీ.. దోస్తుల ఇండ్లల్ల దావత్‌లు!

హైదరాబాద్ అనంగనే గంగ-జమున తెహజీబ్ యాద్కొస్తది. రేపటి పండుగ కోసం కాచిగూడ కబేళాలో గొర్రెల విక్రయాలు గట్టిగ జోరందుకున్నాయి. "భాయ్.. గొర్రెల రేట్లు మస్తు పెరిగా, పండుగ గదా తగ్గేదే లే" అంటూ ఖరీదు చేస్తున్నారు. రేపు నమాజ్ కాగానే ఇండ్లల్ల కుర్బానీ ఇచ్చి, మటన్ బిర్యానీ, షీర్ ఖుర్మాలతో దోస్తులందరికీ దావత్‌లు ఇచ్చేందుకు సిటీ జనాలు రెడీ అయిపోయారు. కాయ్‌నత్ అంతా ఈద్ ఖుషీలే కనిపిస్తున్నాయి.


## పోలీసుల గట్టి బందోబస్తు.. చెక్‌పోస్టుల ఏర్పాటు

పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు.

## అక్రమ రవాణాపై నిఘా

అంబర్‌పేట మెయిన్ రోడ్డులోని 'విశాల్' మార్కెట్ వద్ద పోలీసులు ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. జంతువుల అక్రమ రవాణా జరగకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

## పండుగ గ్రాండ్‌గా ప్రశాంతంగా జరుపుకోవాలి



బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలి.. శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా ముస్లిం చూడాలి.అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశాం

**- డీసీపీ రక్షిత కృష్ణమూర్తి**



# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి: సీపీఎం డిమాండ్

**దున్నపోతుకు ఆటోను కట్టి అంబర్‌పేటలో వినూత్న నిరసన**

**కేంద్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డ సీపీఎం కన్వీనర్ మహేందర్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, మే 27:**
కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఇయ్యాల అంబర్‌పేటలో వినూత్న నిరసన ప్రదర్శన జరిగింది. సీపీఎం అంబర్‌పేట నియోజకవర్గ కన్వీనర్ మహేందర్ ఆధ్వర్యంలో తిలక్ నగర్ నుంచి చే నెంబర్ చౌరస్తా వరకు దున్నపోతుకు ఆటోను కట్టి ఊరేగిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ... గత పది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ (కచ్చా చమురు) ధరలు తగ్గుతున్నప్పటికీ, మన దేశంలో మాత్రం ధరలను పెంచుకుంటూ పోవడం దుర్మార్గమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, అదానీ, అంబానీ వంటి సంస్థల సంస్థల ఆదాయాలను పెంచడానికి పేరు పెట్టారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించకపోతే, రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు వై. వరలక్ష్మి, జోన్ కమిటీ సభ్యులు జి. రాములు, షబానా, అఖిల్, సుబ్బారావు, ఏసు, శ్రీనివాస్, రాయిస్, జెమిస్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.



# కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పుట్టినరోజు..

**విషెస్ తెలిపిన అధికారులు**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, మే 27:** కాచిగూడ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బి.వీర కౌశిక్ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సైలు జ్ఞానేశ్వర్, వీర మల్లేష్, కేటీ నాయ, శ్రీకాంత్, రాకేష్‌తో పాటు అధికారి నారాయణరెడ్డి తదితరులు.




# హైదరాబాద్‌లో జలమండలి షాక్..

**మంచినీటిని వృథా చేశారంటూ రూ.10 వేల జరిమానా**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:**
హైదరాబాద్‌లో మంచినీటిని వృథా చేసినందుకు జలమండలి ఒక వ్యక్తికి రూ.10వేల జరిమానా విధించింది. తాగునీటిని ఇతర అవసరాలకు ఉపయోగించినందుకు గాను అధికారులు ఈ చర్య తీసుకున్నారు. బంజారాహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 12లో ఆరెంజ్ ట్రీ ఫర్నీచర్ దుకాణం వద్ద ఈ ఘటన జరిగింది. తాగునీటితో ఒక వ్యక్తి దుకాణ ప్రాంగణాన్ని కడిగాడు. తనిఖీల సందర్భంగా జలమండలి అధికారులు దీనిని గుర్తించారు.స్వయంగా రంగంలోకి దిగిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంచినీటిని వృథా చేస్తున్న వ్యక్తిని గుర్తించి అక్కడికక్కడే రూ.10 వేల జరిమానా విధించారు. ఈ క్రమంలో నగర ప్రజలకు జలమండలి అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.తాగునీటిని కేవలం తాగడానికి, గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు. రోడ్లు, ఇళ్ళు, వాహనాలు కడగడానికి ఉపయోగించకూడదని అన్నారు. నీటి వృథాను అరికట్టడంలో ప్రజలు భగస్వాములు కావాలని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవని జలమండలి హెచ్చరించింది.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారం..

**శివసేన నేతపై పోలీసులకు సీనియర్ జర్నలిస్ట్ సద్దాం ఫిర్యాదు**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, మే 27:**
తనపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తూ, వ్యక్తిత్వ సహననానికి పాల్పడుతున్న శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ సద్దాం హుస్సేన్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఇయ్యాల ఆయన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ టి.కిరణ్ కుమార్‌ను కలసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా జర్నలిస్ట్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ ... గత మంగళవారం నుంచి సోషల్ మీడియాలో తనపై ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారాలు సాగుతున్నాయి. తాను ఎవరి వద్దనో డబ్బులు తీసుకుంటున్నానంటూ శివసేన నేత సుదర్శన్ ఆరోపణలు చేస్తూ పోస్టులు పెట్టారని ఆయన చెప్పారు. సమాజంలో ఒక బాధ్యతాయుతమైన జర్నలిస్ట్‌గా ఉన్న తన ప్రతిష్టను భంగం కలిగించడానికే ఈ విధమైన దుష్ప్రచారానికి ఒడిగట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుదర్శన్‌పై గతంలోనూ అనేక కేసులు ఉన్నాయని నిందితుడైన సుదర్శన్ చరిత్ర అంతా అక్రమాలతో కూడుకున్నదని సద్దాం తెలిపారు.

అనేక బిల్డర్లను, వ్యాపారస్తులను భయభ్రాంతులను గురియడం ఇతనికి అలవాటుగా మారిందని తెలిపారు. జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తూ సమాజంలో వారికున్న గౌరవాన్ని తగ్గించాలని చూస్తే ఇలాంటి వ్యక్తులపై




క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్ట్ సద్దాం ఫిర్యాదును స్వీకరించిన అంబర్‌పేట ఎస్‌హెచ్‌వో కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోనివ్వబోమని, సోషల్ మీడియా వేదికగా జరిగిన ఈ ప్రచారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు

# బాల్కసుమన్ హింసాత్మక వ్యాఖ్యలు : కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:**
బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా "మిలిటెంట్ తరహా పోరాటాలు" చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలను తగలబెట్టాలని, రైలు పట్టాలను పీకేయాలని పిలుపునివ్వడాన్ని ఆయన



తీవ్రంగా తప్పుబట్టారు.

ఇలాంటి విధ్వంసకర వ్యాఖ్యలు చేయడం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయాలని పిలుపునివ్వడం ఉగ్రవాద చర్యలతో సమానమని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆస్తి పన్నుపై బిగ్ రిలీఫ్..

# వంద శాతం వడ్డీ మాఫీ.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:**
హైదరాబాద్ నగర పరిధిలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ ఆస్తులపై సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ ట్యాక్స్ (ఆస్తి పన్ను) బకాయిల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు భారీగా పేరుకుపోవడంతో మున్సిపల్ కార్పొరేషన్ల ఆర్థిక పరిస్థితిపై పడుతున్న ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ అడుగు వేసింది.




ఇందులో భాగంగానే, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వివాదానికి ముగింపు పలుకుతూ ప్రభుత్వం ప్రత్యేక 'వన్ టైమ్ సెటిల్మెంట్' విధానాన్ని ప్రకటించింది. నగర పరిధిలోని మొత్తం 2,217 ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి ఇప్పటివరకు అసలు పన్ను, దానికి తోడైన భారీ వడ్డీ, జరిమానాలు (పెనాల్టీలు) కలిపి సుమారు 5,864 కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయి. అయితే, తాజా ఓటీఎస్ మార్గదర్శకాల ప్రకారం.. ఈ బకాయిలపై ఉన్న వడ్డీ, పెనాల్టీలను ప్రభుత్వం 100 శాతం పూర్తిగా మాఫీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ భారీ వడ్డీ మాఫీ నిర్ణయం వల్ల వందల కోట్ల అదనపు భారం తప్పుతుంది. ఇకపై సంబంధిత ప్రభుత్వ శాఖలు లేదా సంస్థలు కేవలం తమ అసలు పన్ను మొత్తమైన 1,686.39 కోట్లను మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని ప్రభుత్వం స్పష్టం చేస్తూ ఇందుకు అధికారికంగా ఆమోదం తెలిపింది.

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్..

### కుప్పకూలిన బ్యాకింగ్ రంగాల షేర్లు..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27:** దేశీయ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ఇయ్యాల తీవ్ర ఒడిదుడుకుల మధ్య ముగిసింది. ఉదయం బుల్స్ పూర్తి స్థాయి ఉత్సాహంతో మార్కెట్‌ను ప్రారంభించినప్పటికీ, ముగింపు సమయానికి ఆ వేగం మందగించింది. లార్జ్-క్యాప్ షేర్లు, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో లాభాల స్వీకరణ మార్కెట్‌ను కిందకు లాగగా, మిడ్-క్యాప్, రంగాల వారీ షేర్లు మాత్రం ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపించాయి. రోజు ముగిసేసరికి సెన్సెక్స్ 142 పాయింట్లు పడిపోయి 75,867 వద్ద ముగియగా, నిఫ్టీ కేవలం 7 పాయింట్ల స్వల్ప క్షీణతతో 23,907 వద్ద ముగిసింది. ప్రధాన సూచీలు నీరసించినప్పటికీ, బ్రాడర్ మార్కెట్ వైపు ఇన్వెస్టర్ల మొగ్గు స్పష్టంగా కనిపించింది. దానికి నిదర్శనంగా నిఫ్టీ మిడ్-క్యాప్ సూచీ 260 పాయింట్లు లాభపడి 62,559 వద్ద ముగియడం విశేషం..





## పోలీసుల కస్టడీకి భగీరథ్..

### మొయినాబాద్‌లో ఫామ్‌హౌస్‌కు తరలింపు..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:** పోక్స్ కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను ఇయ్యాల పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్స్ కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథపై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బండి భగీరథ్ నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని.. వారం రోజుల పాటు అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పోలీసులు స్పష్టం చేశారు. కానీ కోర్టు మాత్రం భగీరథ్‌ను మూడు రోజుల వరకే పోలీసుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

## పినరయి విజయన్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత...

## ఈడీ అధికారులపై సీపీఎం కార్యకర్తల దాడి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27:** కేరళలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ అద్దెకు ఉంటున్న నివాసం వద్ద ఇయాల తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు ముగించుకుని వెళుతున్న సమయంలో వారి వాహనాలపై సీపీఎం కార్యకర్తలు, సానుభూతిపరులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో మూడు వాహనాలు ధ్వంసం కాగా, పలువురికి



గాయాలయ్యాయి.సీఎంఆర్ఎల్-ఎక్సాలాజిక్ ఆర్థిక లావాదేవీల కేసుకు సంబంధించి ఈడీ అధికారులు విజయన్ నివాసంలో సోదాలు నిర్వహించారు. సోదాలు ముగిశాక అధికారులు తమ కాన్వాయ్‌లో బయలుదేరగా, అప్పటికే అక్కడ గుమిగూడిన సీపీఎం కార్యకర్తలు వారిని అడ్డగించారు. ఆగ్రహంతో కర్రలు, రాళ్లతో వాహనాలపై దాడి చేసి అద్దాలు పగలగొట్టారు.

ఘటన జరిగినప్పుడు పోలీసులు మొదట ప్రేక్షకపాత్ర వహించారనే విమర్శలు వస్తున్నాయి. ఈడీ అధికారులు ఎలాగోలా అక్కడి నుంచి తప్పించుకుని, సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు రంగంలోకి దిగి దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ప్రారంభించారు. అరెస్టు నుంచి తప్పించుకోవడానికి కొందరు కార్యకర్తలు సమీపంలోని పార్టీ కార్యాలయంలోకి పరుగులు తీయగా, పోలీసులు ఆ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. ఈ ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.



## వానలు పడుతున్నాయి.. ముందస్తు చర్యలు చేపట్టండి..

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:**

రాష్ట్రంలో వర్షసూచన నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను కోరారు. ధాన్యం తరవకుండా టార్పాలెన్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తైన కేంద్రాల నుండి ధాన్యం ఉన్న కొనుగోలు కేంద్రాలకు టార్పాలెన్లు పంపండని సూచించారు. సీఎం రేవంత్ రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు

## కొనసాగుతున్న మాటల యుద్ధం..

## కేటీఆర్‌కు పొంగులేటి సవాల్..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:**

ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య




మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు.

## తెలంగాణలో 12 మంది తహశీల్దార్ల బదిలీ..

### డీఆర్ఓ, ఎస్‌డీసీ పోస్టుల్లో కొత్త నియామకాలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రభుత్వం పలువురు అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పరిపాలనాపరమైన అవసరాల దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న 12 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారులకు తక్షణమే అమల్లోకి వచ్చేలా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్లు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా కొత్త పోస్టింగులను కేటాయించారు. ఈ బదిలీలకు సంబంధించిన పూర్తి నివేదికను, అధికారులు విధుల్లో చేరిన వివరాలను ప్రభుత్వానికి తక్షణమే సమర్పించాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్‌తో పాటు సంబంధిత జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.






## గాంధీభవన్‌లో గల్లాలు పట్టుకుని

## కొట్టుకున్న కాంగ్రెస్ నేతలు..

### అడ్డుకున్న హన్మంతన్న

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 27:**

హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ లో ఇయ్యాల తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. పార్టీ సీనియర్ నేత, మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇన్ చార్జ్ ఉస్మాన్ అల్ హాజ్రీల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. మొదట ఇద్దరి మధ్య మాటల యుద్ధంతో ప్రారంభమైన ఈ గొడవ కాస్తా శృతిమించి ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఆగ్రహంతో ఉస్మాన్.. ఫిరోజ్‌ఖాన్‌ను గట్టిగా తోసేయడంతో ఆయన ఒక్కసారిగా కిందపడిపోయారు. గాంధీభవన్ లో సీనియర్ నేతల సమక్షంలోనే ఈ రసాభాస జరగడంతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. ఈ గొడవ మరింత పెద్దది కాకుండా ఉండేందుకు అక్కడే ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఆవేశంలో ఉన్న నేతలు వీహెచ్‌ను కూడా పక్కకు తోసేసేందుకు ప్రయత్నించడంతో వాతావరణం మరింత వేడెక్కింది.


వెంటనే అప్రమత్తమైన మిగతా కాంగ్రెస్ నాయకులు, భద్రతా సిబ్బంది మధ్యలో దూరి ఇరువర్గాలను విడదీయ డంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది..



## ప్రధాని మోదీతో సీఎం విజయ్ భేటీ..

### కీలక అంశాలపై చర్చ..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27:** తమిళనాడు నూతన ముఖ్యమంత్రి తలపతి విజయ్ దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హస్తిన వెళ్లిన ఆయన.. ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ ని పార్లమెంట్ భవనంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ భేటీ అనంతరం సీఎం విజయ్ మరికొందరు కేంద్ర పెద్దలతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్‌లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అయితే, కొత్త ముఖ్యమంత్రిగా పదవిని తర్వాత కేంద్ర ప్రభుత్వ పెద్దలతో ఆయన జరుపుతున్న తొలి అధికారిక పర్యటన ఇదే కావడంతో రాజకీయ వర్గాల్లో దీనిపై ఆసక్తి నెలకొంది. ఈ పర్యటన మర్యాదపూర్వకమైనదే అయినప్పటికీ, తమిళనాడు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల ఆమోదం, కేంద్ర-రాష్ట్ర బంధాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై సీఎం విజయ్ ప్రధానితో డిస్కస్ చేశారని టీవీకే వర్గాలు తెలిపాయి.



## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..


### ఇకపై రేషన్ పంపిణీలో సరికొత్త సంస్కరణలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27:** దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ను మరింత ఆధునీకరించడానికి, పారదర్శకతను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు ముఖ్యమైన పంపిణీ, సాంకేతిక పథకాలను విలీనం చేస్తూ.. 'సార్థక్-పీడీఎస్' అనే సరికొత్త పథకానికి ప్రధాన మంత్రి నేతృత్వంలోని కేంద్ర మంత్రిమండలి ఇవాళ ఆమోదం తెలిపింది. అయితే, ఆహార భద్రత, పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం కోసం గతంలో ఉన్న రెండు ప్రధాన విభాగాలను ఈ కొత్త పథకంలో విలీనం చేశారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద రాష్ట్రాల పరిధిలో ఆహార ధాన్యాల రవాణా, రేషన్ దుకాణాల డీలర్ల మార్జిన్ల కొరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు ఆర్థిక సాయం చేయనున్నారు. టెక్నాలజీతో ప్రజా పంపిణీ వ్యవస్థలో సంస్కరణలు తెచ్చే పథకమే 'స్మార్ట్ పీడీఎస్' పథకం.రేషన్ కార్డుల పూర్తి డిజిటలైజేషన్, ఆధార్ అనుసంధానం ఈ-పోస్ పరికరాల ద్వారా రేషన్ దుకాణాల ఆటోమేషన్‌ను ఈ పథకం మరింత ముందుకు తీసుకెళ్తుంది. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఆన్‌లైన్ కేటాయింపులు, కంప్యూటరైజ్డ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్‌ను ఈ ప్రాజెక్ట్ సులభతరం చేయనుంది.

## ఆఫ్రికా దేశాల్లో విజృంభిస్తున్న ఎబోలా వైరస్‌కు వ్యాక్సిన్‌ను కొనుగొన్న రష్యా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27:**

ఆఫ్రికా దేశాల ను వణికిస్తున్న ఎబోలా కొత్త వేరియంట్ కు తమ శాస్త్రవేత్తలు సరికొత్త వ్యాక్సిన్ ను కనుగొన్నట్లు రష్యా ప్రకటించింది.




కాంగో , ఉగాండా దేశాల్లో బుండిబుగ్యో అనే కొత్త రకం ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. ఈ ప్రాణాంతక వేరియంట్‌కు ఇప్పటివరకు ఎలాంటి గుర్తింపు పొందిన టీకా లేకపోవడంతో రష్యా తెచ్చిన కొత్త ఆవిష్కరణకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రస్తుతం సెంట్రల్ ఆఫ్రికా దేశాల్లో బుండిబుగ్యో ఎబోలా రకం తీవ్ర కలకలం రేపుతోంది. కాంగోలో దీని తీవ్రత అత్యంత ప్రమాదకర స్థాయికి చేరినట్లు డబ్ల్యూహెచ్‌ఓ వెల్లడించింది. ఇప్పటికే అక్కడ వందల మంది ఈ వైరస్ బారినపడ్డారు. డజన్ల కొద్దీ మరణాలు సంభవించడంతో అంతటా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న ఎబోలా వ్యాక్సిన్లు కేవలం 'జైర్' అనే పాత వేరియంట్‌పై మాత్రమే పనిచేస్తుండటంతో ఈ కొత్త ముప్పును అడ్డుకోవడం వైద్య నిపుణులకు సవాలుగా మారింది.

## కర్ణాటక రాజకీయాల్లో ఖుర్చీ కొట్లటాకు తెర...

## రేపే సీఎం సిద్ధరామయ్య రాజీనామా..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27:**

కర్ణాటక రాజకీయం రసతవత్తరంగా మారింది. సీఎం మార్పుపై



ఎలాంటి చర్చ జరగలేదని అధిష్టానం పెద్దలు చెబుతున్నప్పటికీ రేపు సిద్ధరామయ్య తన సీఎం పదవికి రాజీనామా చేయబోతున్నారనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి.

ఈ మేరకు సిద్ధరామయ్య గవర్నర్ అపాయింట్ మెంట్ సైతం కోరారని ఆయన రాజీనామా అనంతరం కొత్త సీఎంగా డీకే శివకుమార్ ఈ నెల 30వ తేదీన ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

జరుగుతున్న పరిణామాలను బట్టి సిద్ధరామయ్య స్థానంలో ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్‌కు రాష్ట్ర పగ్గాలు అప్పగించేందుకు కాంగ్రెస్ పెద్దలు సిద్ధమయ్యారని అంతా భావిస్తుండగా రాహుల్ గాంధీ వేసిన సరికొత్త వ్యూహం అందరిని ఆశ్చర్యపరిచేలా చేస్తోంది. సీఎం మార్పుతో పాటే మంత్రివర్గాన్ని ప్రక్షాళన చేయాలని ఇందుకోసం కేరళ మోడల్ అనుసరించాలని రాహుల్ గాంధీ ప్రతిపాదించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్
బుధవారం । 27 । మే । 2026
03

ప్రియుడితో కలిసి పాపం చేసిన పవిత్ర..

# కట్ చేస్తే, జీవిత ఖైదు..



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, మే 27:** ఏపీ చిత్తూరు జిల్లా రామకుప్పంలో జరిగిన చిన్నారుల దారుణ హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నారనే కారణంతో ఇద్దరు కన్న కొడుకులను హత్య చేసిన తల్లి పవిత్రకు జీవిత ఖైదు విధించింది. 2017లో జరిగిన ఈ ఘటనలో, తన ప్రియుడు వేమన్నతో కలిసి కొత్త జీవితం ప్రారంభించాలనే ఉద్దేశంతో పవిత్ర తన 6 ఏళ్ల, 3 ఏళ్ల పిల్లలను ఉరి వేసి చంపినట్లు విచారణలో తేలింది.

## నేను ఎప్పుడూ నా లుక్స్ కంటే.. పాత్రను ఇష్టపడుతానంట ఎన్న శార్వరి వాఘ్




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:** బాలీవుడ్ యంగ్ హీరోయిన్ శార్వరి వాఘ్ భారీ యాక్షన్ చిత్రం 'ఆల్ఫా'లో స్టార్ హీరోయిన్ ఆలియా భట్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆలియా భట్‌తో తనకున్న బాండింగ్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. "ఇండస్ట్రీలో ఇద్దరు హీరోయిన్లు స్నేహితులుగా ఉండలేరనేది ఒక పెద్ద అబద్ధం. ఆమె నాపై చూపించిన ప్రేమ, సపోర్ట్ నిజంగా ఎంతో గొప్పవి. మా సినిమా టీమ్ అందరికీ ఆమె ఒక పెద్ద చీర్‌లీడర్ లాంటిదని తెలిపింది.

## ఎపిక్ 'ప్రియసఖి' సాంగ్.. హైప్ మరింత పెంచేలా




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:** యంగ్ క్యాస్టింగ్ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న యూత్ ఫుల్ లవ్ స్టోరీ ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్‌పై రోజురోజుకు ఆడియన్స్‌లో ఇంట్రెస్ట్ పెరుగుతోంది. ఇప్పటికే టైటిల్, గ్లింప్స్ తో యూత్ లో మంచి బజ్ క్రియేట్ చేసిన ఆ చిత్రం.. ఇప్పుడు ప్రియసఖి సాంగ్ తో మరింత హైప్ సంపాదించుకుంది.



## సెక్సీగా మృణాల్ ఠాకూర్....

### చూపులతోనే మెస్మరైజ్ చేస్తూ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:** తాజాగా హీరోయిన్ మృణాల్ ఠాకూర్ సెక్సీగా తన లుక్స్‌తో మెస్మరైజ్ చేస్తూ వైరల్ అవుతుంది



## 'పెద్ది' గురించి అందరి నోటా ఒకే మాట..

### చరణ్ నిజంగానే ఆ ఘనత సాధించగలడా

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రాన్ని జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇక ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, టెక్నీషియన్స్ ఎవరిని అడిగినా ఒకే మాట చెబుతున్నారు. అదేంటంటే.. 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్ నటన అద్భుతంగా ఉందని, ఈ చిత్రంలోని ఆయన పెర్ఫార్మెన్స్‌కు నేషనల్ అవార్డు వచ్చే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటివరకు ఈ సినిమా కోసం పనిచేసిన పలువురు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## చిన్న వయసులోనే ఆ తప్పు చేశా.. నా మీదే నాకే జాలి వేస్తుంది'




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:** ఒకప్పుడు గ్లామర్ హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులను అలరించింది సంజన గల్రానీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన బుజ్జిగాడు సినిమాతో తెలుగులో గుర్తింపు తెచ్చుకున్నది. అనంతరం డ్రగ్స్ కేసులో చిక్కుకుని తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఆమె, కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. కాగా.. ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆమె తన సినీ ప్రయాణం, చిన్న వయసులో చేసిన తప్పులు, ఎదుర్కొన్న మానసిక ఒత్తిళ్ల గురించి ఎమోషనల్ కామెంట్స్ చేపింది..

## బికినీ షాట్‌లో సెగలు పుట్టిస్తూ... దంగల్ బ్యూటీ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:** అమాయకపు చూపులతో.. గ్లామర్ అందాలతో కుర్రకారు హృదయాలను దోచుకునే సాన్య మల్హోత్రా గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అమీర్ ఖాన్ ప్రధానోపాత్రలో స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన దంగల్ సినిమాలో కీలక పాత్ర పోషించి, ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఈ ఒక్క సినిమాతో ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత పలు బాలీవుడ్ చిత్రాలలో నటిస్తూ భారీ పాపులారిటీ అందుకున్న సాన్యా.. ఈ



మధ్యకాలంలో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ సెగలు పుట్టించే రేంజ్ లో గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది.




## లెస్పియన్ రూమర్స్‌పై స్పందించిన మౌనీ రాయ్.. చర్చనీయాంశంగా మారిన పోస్ట్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 27:** బాలీవుడ్ హాట్ బ్యూటీ మౌనీ రాయ్, ఆమె భర్త సూరజ్ నంబియార్‌ల విడాకుల వ్యవహారం గత కొద్ది కాలంగా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరు తమ ఇష్టపూర్వకంగానే విడిపోతున్నామని వెల్లడించారు. అయినప్పటికీ వీరి విడాకుల వార్తలు నిత్యం ఏదో ఒకటి వైరల్ అవుతూనే ఉంటాయి. మరీ ముఖ్యంగా మౌనీ రాయ్, సూరజ్ దిశా పటానీ కారణంగానే విడిపోయారంటూ పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. అంతేకాకుండా మౌనీ రాయ్, దిశా గత కొద్ది కాలంగా వీరు రిలేషన్‌లో ఉన్నారని.. 'లెస్పియన్స్' అంటూ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇద్దరు కలిసి తరచూ వెకేషన్లకు వెళ్లడం, పార్టీలతో అత్యంత క్లోజ్‌గా దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఈ పుకార్లకు మరింత బలం చేకూరినట్లు అయింది. దిశా పటాని కోసమే తన నాలుగేళ్ల బంధాన్ని కూడా మౌనీరాయ్ వదులుకుందని టాక్.

# 'ఛీ.. ఛీ.. నువ్వసలు తల్లివేనా..?..

## కన్నబిడ్డపై లవర్‌తో రేప్ చేయించింది

**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, మే 27:** సొంత కూతురిపై అఘాయిత్యానికి తల్లే సహకరించింది. బాలికపై కన్నేసిన ప్రియుడి వద్దకు బలవంతంగా తీసుకెళ్లిందా తల్లి. ఈ దారుణ ఘటన రెండు నెలల కిందట చోటుచేసుకోగా బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఆలస్యంగా



వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రొద్దుటూరులో ఈ దారుణం చోటు చేసుకుంది. వైఎస్ఆర్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వ్యక్తితో పులివెందులకు చెందిన మహిళ వాసుకి (పేరు మార్చం)తో 2010లో వివాహం జరిగింది. వీరికి కుమార్తె, కుమారుడు సంతానం. భర్త 2017లో కువైట్ వెళ్లగా.. అప్పటి నుంచి ఇద్దరు పిల్లలతో కలిసి వాసుకి పులివెందులలో అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో వాసుకికి పులివెందులకు చెందిన నవకిషోర్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అదికాస్తా వివాహేతర సంబంధంకి దారి తీసింది. వీరి సంబంధం భర్తకు తెలియడంతో గొడవలు జరిగాయి. దీంతో గతేడాది దంపతులు విడిపోయి విడిగా జీవిస్తున్నారు. భర్తతో విడిపోయిన తర్వాత నుంచి వాసుకి ఇద్దరు పిల్లలతో పులివెందులలో నివసిస్తుంది. అయితే వాసుకి కుమార్తెపై కన్నేసిన నవకిషోర్ తరచూ ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. ఆ విషయం కుమార్తె తల్లి వాసుకికి చెప్పడంతో బయటికి చెబితే చంపేస్తామని బెదిరించింది.

అసలు విషయం తెలుసుకున్న వాసుకి ప్రియుడు నవకిషోర్‌కి బుద్ధిచెప్పడానికి బదులు మరింత సహకరించింది. ఈ క్రమంలో రెండు నెలల కిందట తన కుమార్తెను స్వయంగా నవకిషోర్ ఉన్న గదికి బలవంతంగా తీసుకెళ్లింది. అక్కడ అతడు బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాలిక గట్టిగా కేకలు వేయడంతో ఎలాగోలా తప్పించుకుని ప్రొద్దుటూరులోని తండ్రికి విషయం తెలిపింది. అయితే బాలిక తల్లి వాసుకి, అమ్మమ్మ, నవకిషోర్ చెల్లి స్వాతి మే 24న ప్రొద్దుటూరులోని బాలిక వద్దకు చేరుకుని తమతోపాటు రావాలని ఇంటిపై రాళ్లతో దాడి చేశారు. బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. నవకిషోర్, అతని చెల్లి స్వాతి, బాలిక తల్లి వాసుకి, అమ్మమ్మపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## ఇద్దరిని కారుతో ఢీ కొట్టి చంపిన యువకుడికి బెయిల్..

# ఇంటికి డ్యాన్సులతో వెల్‌కమ్ చెప్పిన పేరెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 27:** ఇద్దరిని కారుతో ఢీ కొట్టి వారి మరణానికి కారణమైన నిందితుడికి జైలుకు వెళ్లిన 22నెలల్లోనే బెయిల్ మంజూరైంది. దీంతో నిందితుడి కుటుంబం డ్యాన్సులు చేస్తూ




సంబురంగా అతడిని ఇంట్లోకి ఆహ్వానించగా ఆ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. మహరాష్ట్రలోని పూణేకు చెందిన 17 ఏళ్ల వేదాంత్ అగర్వాల్ అనే వ్యక్తి 2024లో ఖరీదైన కారుతో బైక్ పై వెళుతున్న అశ్విని, అనీష్ అనే టెకీలను ఢీ కొట్టాడు. తీవ్రగాయాలపాలైన ఇద్దరూ అక్కడిక్కడే మరణించారు. యాక్సిడెంట్ చేసిన సమయంలో వేదాంత్ మద్యం మత్తులో ఉన్నాడు.

అంతే కాకుండా నిందితుడు 200 కిలోమీటర్ల వేగంతో కారు నడుపుతున్నట్టు విచారణలో తేలింది. యాక్సిడెంట్ చేసిన పదిహేను రోజుల్లోనే నిందితుడికి బెయిల్ మంజూరు అవ్వడంతో అప్పట్లో తీవ్రవిమర్శలు వచ్చాయి. దీంతో కేసుపై మరోసారి విచారణ జరిపి జైలుకు పంపించారు. అయితే నిజానికి ఈకేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష పడాల్సి ఉంది. కానీ కేవలం రెండేళ్లకే మళ్లీ అతడు బెయిల్ పై బయటకు వచ్చాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులు నోట్ల కట్టలతో తయారు చేసిన మాలలు మెడలో వేసుకుని, డ్యాన్సులు చేస్తూ అతడిని ఇంట్లోకి ఆహ్వానించారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవ్వడంతో నెటిజన్లు మరోసారి న్యాయవ్యవస్థపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

డబ్బుంటే ఎంతటి నేరం చేసైనా తప్పించుకోవచ్చని అంటున్నారు. కుమారుడు ఇద్దరి మరణానికి కారణమయ్యాడనే బాధ లేకుండా కుటుంబ సభ్యులు చేసిన సంబురాలపై మండిపడుతున్నారు.